చిన్నారుల బాల్యం..పోక్సోతో భద్రం

భరోసా కేంద్రాలు

- పసిపిల్లల నుంచి అన్ని రకాల వయసుల మహిళలకు ఎదురయ్యే రకరకాల సమస్యలను పరిష్కరించడానికి తెలంగాణ రాష్ట్రం భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసింది. ఈ కేంద్రాల్లో వైద్యం, న్యాయం, కౌన్సిలింగ్, ఉపాధి నైపుణ్యాలను అందిస్తుంటారు.

బాల కార్మిక చట్టం

- ఈ చట్టం 10 అక్టోబర్ 2006 నుంచి దేశ వ్యాప్తంగా అమల్లోకి వచ్చింది.
- ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 10 అక్టోబర్ 2006 నుంచి అమల్లో ఉంది.
- ఈ చట్టం ప్రకారం 14 సంవత్సరాల్లోపు వయస్సుగల బాలబాలికలతో పనులు చేయించుకొన్న యజమానులకు కనీసం 3 నుంచి 12 నెలల వరకు జైలు శిక్ష రూ. 10000 నుంచి జరిమానా విధిస్తారు.
- నిషేధించిన వృత్తుల్లో బాలబాలికలందరికీ ఉచిత భోజన వసతి సౌకర్యాలతో కూడిన ప్రత్యామ్నాయ విద్యను బోధించడానికి ఏర్పాట్లు చేస్తారు.

బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చట్టం (2005)

- బాలల హక్కుల పరిరక్షణకు బాలలపై జరిగే నేరాలను సత్వరం విచారించి తగిన న్యాయాన్ని అందించేందుకు జాతీయ స్థాయిలోను, రాష్ట్రాల్లోను బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ల ఏర్పాటు కోసం ఈ చట్టాన్ని రూపొందించారు.
- బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చట్టం జనవరి 20, 2006న రాష్ట్రపతి ఆమోదం పొందింది. 1998, నవంబర్ 29న బాలల హక్కులపై ఐక్యరాజ్యసమితి సమావేశంలో స్వీకరించి, 1992 డిసెంబర్ 11న భారత ప్రభుత్వం ఆమోదించిన బాలల హక్కులు ఈ చట్టంలో పొందుపరిచారు.
- ఈ చట్టం ప్రకారం కేంద్ర ప్రభుత్వం ఒక నోటిఫికేషన్ ద్వారా మార్చి 2007లో బాలల హక్కుల కోసం జాతీయ కమిషన్‌ను ఏర్పాటు చేసింది. 0 నుంచి 18 సంవత్సరాల్లోపు వారు బాలలుగా పరిగణించబడతారు.

బాలకార్మిక (నిషేధ, నియంత్రణ) చట్టం 1986కి సవరణలు

- 2015 మే 13న ప్రధాని అధ్యక్షతన సమావేశమైన కేంద్ర మంత్రి వర్గం బాలకార్మిక (నిషేధ, నియంత్రణ) చట్టానికి కింద తెలిపిన సవరణలకు ఆమోదం తెలిపింది.
- 14 సంవత్సరాల్లోపు బాలబాలికలను అన్ని వృత్తులు, ప్రక్రియలో నియమించడాన్ని నిషేధించారు.
- ఉద్యోగ నియామకానికి నిషేధిత వయస్సును విద్యాహక్కు చట్టం (2009)లో పేర్కొన్న విధంగానే ఉంటాయి. అయితే కింది మినహాయింపులుంటాయి. అవి

ఎ) బాలబాలికలు తమ కుటుంబానికి లేదా కుటుంబ సంస్థకు సహాయపడుతుంటే వారికి ఈ నిషేధం వర్తించదు. అయితే వారిని ప్రమాదకర వృత్తులు లేదా ప్రక్రియల్లో నియమించరాదు.

- ఏవి ప్రమాదకర వృత్తులు, ప్రక్రియలన్న విషయాన్ని షెడ్యూల్‌లో ఇస్తారు. వీరిని పాఠశాల ముగిసిన తర్వాత మాత్రమే కుటుంబాలు లేదా కుటుంబ సంస్థల్లో నియమించాలి.

బి) ఒక బాలుడు లేదా బాలికను దృశ్య-శ్రవణ వినోద పరిశ్రమలో ఒక ఆర్టిస్ట్‌గా నియమిస్తే అటువంటి నియామకాలకు నిషేధం వర్తిస్తుంది. వాణిజ్య ప్రకటనలు, చలన చిత్రాలు, టెలివిజన్ సీరియల్స్ లేదా ఇతర వినోద లేదా క్రీడా కార్యకలాపాల్లో నియమిస్తే అటువంటి నియామకాలకు ఈ నిబంధన వర్తించదు.

- అయితే వారిని సర్కస్‌లో నియమించకూడదు. అటువంటి నియామకాలు జరిపిన సందర్భాల్లో షెడ్యూల్‌లో నిర్దేశించిన విధంగా కొన్ని భద్రతా చర్యలు తీసుకోవాలి. నిబంధనలకు అనుగుణంగా నియామకాలు జరగాలి. నిర్దేశిత పనులు బాలబాలికల పాఠశాల విద్యకు అవాంతరం కాకూడదు.

జాతీయ బాల కార్మిక ప్రాజెక్ట్ (ఎన్‌సీఎల్‌పీ) 1988

- మనదేశంలో 5-14 వయో గ్రూపుల్లోని బాల కార్మికుల సంఖ్య 2011 జనగణన ప్రకారం 43.53 లక్షలు ఉంది. 2001 జనగణనలో బాల కార్మికుల సంఖ్య కంటే 2011లో గణనీయంగా తగ్గింది. బాలకార్మిక వ్యవస్థ నుంచి విముక్తి కల్పించిన బాలబాలికలకు పునరావాసం కల్పించేందుకు జాతీయ బాల కార్మిక ప్రాజెక్టు (ఎన్‌సీఎల్‌పీ) పథకాన్ని ప్రభుత్వం 1988 నుంచి అమలు చేస్తుంది.

జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్
(National Commission For Protection of Child Right - NCPRC)

- ఈ కమిషన్ చైర్‌పర్సన్, సభ్యులను కేంద్ర ప్రభుత్వం నియమిస్తుంది.
- చైర్‌పర్సన్, సభ్యుల పదవీకాలం 3 సంవత్సరాలు. రెండు పర్యాయాలకు మించి వీరు ఈ పదవులను చేపట్టరాదు. చైర్‌పర్సన్ 65 సంవత్సరాల గరిష్ఠ వయస్సు వరకు లేదా 3 సంవత్సరాల్లో ఏది ముందుగా అయితే అంతకాలం పాటు పదవిలో ఉంటారు.
- సభ్యుల గరిష్ఠ వయోపరిమితి 60 సంవత్సరాలు లేదా 3 సంవత్సరాల్లో ఏది ముందుగా అయితే అంతవరకు పదవిలో ఉంటారు.
- చైర్‌పర్సన్ లేదా సభ్యులు ఎప్పుడైనా తమ స్వదస్తూరితో సంతకం చేసిన రాజీనామా పత్రాన్ని కేంద్ర ప్రభుత్వానికి పంపి రాజీనామా చేయవచ్చు.
- చైర్‌పర్సన్, సభ్యుల జీతభత్యాలను కేంద్ర ప్రభుత్వమే నిర్ణయిస్తుంది. పదవిలో ఉన్నంత కాలం వీరికి నష్టం కలిగేలా జీత భత్యాలను తగ్గించరాదు.
- చైర్‌పర్సన్ లేదా సభ్యులు దివాళా తీసినపుడు, తన పదవి బయట ఏదైనా ఇతర లాభదాయక పదవులు చేపట్టినా, చేయవలసిన పనిని నిరాకరించినా లేదా చేయరాని పనిని చేసినా మానసిక స్థితి సరిగా లేదని తగిన అథారిటీ ధ్రువీకరించినా, ప్రజాశ్రేయస్సుకు వ్యతిరేకమైన పనిని చేసేందుకు తన పదవిని వినియోగించినా, కమిషన్ అనుమతి లేకుండా వరుసగా 3 సమావేశాలకు గైర్హాజరైనా, నైతికంగా విఫలమై న్యాయస్థానంలో శిక్ష విధించినా పదవి నుంచి తొలగిస్తారు.
- అయితే వీటిపై విచారణ జరుగుతున్నప్పుడు తమ వాదనను చెప్పుకునే హక్కును కలిగి ఉంటారు. కమిటీ కనీసం 3 నెలలకోసారి సమావేశమవుతుంది. సమావేశానికి అవసరమైన కోరంను కేంద్రప్రభుత్వం నిర్ణయిస్తుంది.
- కమిషన్ విధి నిర్వహణలో సాయపడేందుకు ఒక మెంబర్ సెక్రటరీని, ఇతర అధికారులను, ఉద్యోగులను కేంద్ర ప్రభుత్వం నియమిస్తుంది.
- మెంబర్ సెక్రెటరీగా నియమించే వ్యక్తి భారత ప్రభుత్వంలో సంయుక్త కార్యదర్శి లేదా అదనపు కార్యదర్శి హోదాకు తక్కువ కాకుండా హోదా కలిగి ఉంటాడు.
- బాలల హక్కుల సంరక్షణకు సంబంధించి అన్ని విషయాలను పరిశీలించే అధికారాన్ని సివిల్ కోర్టు హోదాలో కమిషన్ కలిగి ఉంటుంది.
- ఒక వేళ బాలల హక్కులకు సంబంధించి క్రిమినల్ అంశం ఏదైనా ఉంటే ఆ ప్రాంత పరిధిలోని మేజిస్ట్రేట్‌కు దాన్ని సమర్పిస్తుంది. అవసరమైతే సుప్రీంకోర్టు, హైకోర్టులను ఆశ్రయించి అవసరమైన ఆదేశాలు రిట్లు జారీ చేసేందుకు కృషి చేస్తుంది.
- రాష్ట్రంలో ఏర్పాటు చేసే కమిషన్‌ను, చైర్‌పర్సన్ సభ్యులను ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు నియమిస్తాయి. రాష్ట్రాల్లో ఆ రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి సమ్మతితో రాష్ట్రస్థాయిలో కనీసం ఒక బాలల కోర్టు ఏర్పాటు చేయబడుతుంది. బాలలపై జరిగే నేరాల విచారణ వేగవంతంగా జరిగేందుకు ఇది తోడ్పడుతుంది. అదే సమయంలో వీలైతే జిల్లాల్లో కూడా ఒక బాలల సెషన్స్ కోర్టు ఏర్పాటు చేయబడుతుంది.
- బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చట్టం 2005కు బాలల హక్కుల పరిరక్షణ చట్టం 2006 ప్రకారం సవరణ జరిగింది. ఈ సవరణ చట్టం 2006, డిసెంబర్ 29న రాష్ట్రపతి ఆమోదం లభించింది.
- ఈ సవరణ ప్రకారం మానవవనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ మంత్రి అనే పదాల స్థానంలో స్త్రీ/ బాలల అభివృద్ధి మంత్రిత్వ శాఖ మంత్రి అనే పదాలు మార్పు చేశారు.

శాంతాసిన్హా - 2007-2010
శాంతా సిన్హా - 2010-2013
కుషాల్‌సింగ్ - 2013 -2015
స్తుతి రేన్ కాకర్ - 2015-2018
ప్రియాంక కానూంగో - 2018-2021
ప్రియాంక కానూంగో 2021 అక్టోబర్‌లో పునర్నియామకం

బాలలపై లైంగిక దాడుల నియంత్రణ చట్టం (2012)

- పెద్దల లైంగిక వేధింపులు, నేరాల నుంచి పిల్లలను రక్షించేందుకు భారతదేశంలో ప్రవేశపెట్టిన తొలి చట్టం ఇది.
- 18 సంవత్సరాల్లోపు బాల బాలికలు అత్యాచారం, తదితర లైంగిక వేధింపులకు గురైనపుడు వారికి ఈ చట్టం ద్వారా సరైన న్యాయం కల్పిస్తారు.
- ఈ చట్టం ప్రకారం బాలుడు లేదా బాలికను ఎట్టి పరిస్థితుల్లోనూ రాత్రిపూట పోలీసు స్టేషన్‌లో ఉంచరాదు.

బాంబే హైకోర్టు నాగపూర్ బెంచ్ తీర్పును నిలిపిన సుప్రీంకోర్టు

- దుస్తులపై నుంచి తాకితే అది పోక్సో చట్టం ప్రకారం లైంగిక దాడి కాదంటూ బాంబే హైకోర్టులోని నాగపూర్ బెంచ్ న్యాయమూర్తి పుష్పా గనేడివాలా 2021 జనవరి 19న తీర్పునిచ్చారు. దీన్ని జాతీయ మహిళా కమిషన్ సుప్రీంకోర్టులో సవాలు చేసింది. సుప్రీం కోర్టు తీర్పునిస్తూ శరీరం- శరీరం (స్కిన్ టు స్కిన్) తాకకపోతే పోక్సో చట్టం కింద లైంగిక నేరం కాదంటూ బాంబే హైకోర్టు ఇచ్చిన తీర్పును 2021 నవంబర్ 18న సుప్రీంకోర్టు కొట్టివేసింది. శరీరాన్ని తాకకపోయినా అలాంటి కామవాంఛను కలిగి ఉండటం కూడా తప్పేనని స్పష్టం చేసింది.

శ్రీతేజ పబ్లికేషన్స్ సౌజన్యంతో...

బాల్య వివాహ నియంత్రణ చట్టం -1929

- బాల్య వివాహాలను నియంత్రించడానికి బ్రిటిష్-ఇండియా 1929, సెప్టెంబర్ 29న ఈ చట్టాన్ని ఆమోదించింది. ఈ చట్టం 1930 ఏప్రిల్ నుంచి జమ్మూ కశ్మీర్ మినహా దేశ మంతటా అమల్లోకి వచ్చింది. దీన్నే 'శారదా' చట్టం అని అంటారు.
- ఈ చట్టం ప్రకారం బాలికల కనీస వివాహ వయస్సు 14 సం.రాలు. బాలుర కనీస వివాహ వయస్సు 18 సంవత్సరాలు. ఈ చట్టాన్ని 1978లో సవరించారు. సవరించిన చట్టం ప్రకారం బాలికల వయస్సు 18 సం.రాలు. బాలుర కనీస వివాహవయస్సు 21 సంవత్సరాలు.

లైంగిక దాడుల నుంచి పిల్లలకు రక్షణ (పోక్సో) సవరణ చట్టం-2019

- చిన్నారులపై అత్యాచారాలతోపాటు మైనర్లపై లైంగిక దాడులకు పాల్పడేవారిని కఠినంగా శిక్షించడానికి వీలుగా పోక్సో చట్టంలోని 2, 4, 5, 6, 9, 14, 15, 34, 42, 45 సెక్షన్లను సవరించింది.
- 16 ఏళ్లలోపు చిన్నారులపై అత్యాచారానికి పాల్పడేవారికి ఉరిశిక్ష విధించడానికి వీలుగా 4, 5, 6 సెక్షన్లకు సవరణలు చేసింది.
- పిల్లల కృత్రిమ ఎదుగుదల కోసం హార్మోన్లు, ఇతర రసాయన ప్రయోగాలు జరిపేవారిని శిక్షించడానికి వీలుగా సెక్షన్ 9కి సవరణలు చేసింది.
- పిల్లలు నీలి చిత్రాల(పోర్నోగ్రఫి) నియంత్రణకు వీలుగా 14, 15 సెక్షన్‌లకు సవరణలు చేసింది. చిన్న పిల్లల నీలి చిత్రాలను ఫోన్‌లోనో, కంప్యూటర్‌లోనో వాటిని కలిగి ఉండటమంటే వాటిని వేరొకరితో పంచుకునే ఉద్దేశం ఉన్నట్లుగానే పరిగణించి శిక్షిస్తారు.
- లైంగిక దాడి స్థాయిని బట్టి10-20 ఏండ్లు లేదా జీవితాంతం జైల్లో ఉండేట్లు కోర్టు శిక్ష విధించవచ్చు. చైల్డ్ పోర్నోగ్రఫీ చేస్తే 5-10 ఏళ్లు జైలు శిక్ష, జరిమానా విధిస్తారు.
- పోక్సో చట్టం కింద నమోదైన కేసుల విచారణకు తెలంగాణ చిన్నారి మిత్ర కోర్టులను ఏర్పాటు చేసింది. పిల్లలపై లైంగిక నేరాల నిరోధక (పోక్సో) చట్టం కింద 100కు పైగా కేసులు నమోదైన చోట వాటిని విచారించేందుకు ప్రతి జిల్లాలో 60 రోజుల్లో కేంద్ర నిధులతో ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు 2019, జూలై 25న ఆదేశించింది.
- చిన్నారులపై లైంగిక నేరాలకు సంబంధించి ఎఫ్ఐఆర్ నమోదైన 24 గంటల్లోపు ప్రాథమిక విచారణను పూర్తిచేయాలి. (నేర సమాచారం తెలిసి చెప్పకపోయినా పోక్సో చట్టం ప్రకారం శిక్షిస్తారు)

విద్య, ఉద్యోగ సమాచారం

జూనియర్ టెక్నీషియన్‌లు...

రక్షణ మంత్రిత్వ శాఖ పరిధిలోని హెవీ వెహికల్ ఫ్యాక్టరీలో ఫిక్స్‌డ్ టర్మ్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 271
- **పోస్టులు:** జూనియర్ మేనేజర్, జూనియర్ టెక్నీషియన్, అసిస్టెంట్, డిప్లొమా టెక్నీషియన్
- **దరఖాస్తు:** వెబ్‌సైట్‌లో
- **చివరితేదీ:** జూలై 5
- **వెబ్‌సైట్:** www.avnl.co.in

మేనేజ్‌లో...

హైదరాబాద్ రాజేంద్రనగర్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ మేనేజ్‌మెంట్ (మేనేజ్)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 4
- **పోస్టులు:** మేనేజ్ ఫెలో, ప్రోగ్రామ్ ఎగ్జిక్యూటివ్,
- **విభాగాలు:** అకడమిక్, ఐటీ
- **దరఖాస్తు:** ఆఫ్‌లైన్‌లో
- **చివరితేదీ:** జూన్ 28
- **వెబ్‌సైట్:** www.manage.gov.in

డీఆర్‌డీవోలో..

హైదరాబాద్‌లోని డీఆర్‌డీవో పరిధిలోని డిఫెన్స్ ఎలక్ట్రానిక్స్ రీసెర్చ్ ల్యాబొరేటరీలో అప్రెంటిస్‌షిప్ కోసం ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 36
- **ఖాళీలు:** గ్రాడ్యుయేట్ (టెక్నికల్, నాన్ టెక్నీషియన్), టెక్నీషియన్
- **ఎంపిక:** వాక్ ఇన్ ఇంటర్వ్యూ ద్వారా
- **ఇంటర్వ్యూ తేదీలు:** జూలై 4, 5
- **వెబ్‌సైట్:** https://www.drdo.gov.in

ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- గ్రూప్స్: జనరల్ స్టడీస్, డీఎస్సీ : జీవశాస్త్రం కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

హిందీలో ఆంధ్ర మహాభాగవతాన్ని సమీక్షించిన వారు?

గ్రూప్స్ ప్రత్యేకం
తెలంగాణ చరిత్ర

1. **ఎండ్లూరి సుధాకర్ రచనలను గుర్తించండి?**
   1) వర్తమానం పాదముద్రలు
   2) నల్లతల్లి, పుట్టినరోజు
   3) అమ్మగాజులు 4) పైవన్నీ
2. **ఎండ్లూరి సుధాకర్ తొలి కవితా సంపుటి?**
   1) వర్తమానం
   2) శ్వాసించే బాల్యం
   3) మిలన్ 4) ఒక వీరుడి తల్లి
3. **పద్మ పురాణోత్తర ఖండం, భాగవత దశమ స్కందం, జ్ఞానవాసిష్ఠ రామాయణం, సకల నీతి సమ్మతం గ్రంథాల రచయిత ఎవరు?**
   1) వేములవాడ భీమకవి
   2) గోన బుద్ధారెడ్డి
   3) చరిగొండ ధర్మన్న
   4) మడికి సింగన
4. **కింది వాటిలో మొదటి సంకలన గ్రంథమేది?**
   1) సకలనీతి సమ్మతం
   2) భాగవత దశమ స్కందం
   3) జ్ఞానవాసిష్ఠ రామాయణం
   4) పద్మపురాణోత్తర ఖండం
5. **రంగనాథ రామాయణం రచించినవారు?**
   1) ఎలకూచి బాలసరస్వతి
   2) పిల్లలమర్రి పినవీర భద్రుడు
   3) గోన బుద్ధారెడ్డి
   4) వేములవాడ భీమకవి
6. **రంగనాథ రామాయణం గురించి సరైన వాక్యాలను గుర్తించండి?**
   1) తెలుగులో తొలి రామాయణం
   2) పూర్వ రామాయణం గోన బుద్ధారెడ్డి రచించారు
   3) ఉత్తర రామాయణం విఠలనాథుడు రచించారు
   4) శివకవుల ద్విపద ప్రభావంతో వచ్చిన వైష్ణవ కావ్యం
   5) పైవన్నీ
7. **తొలి తెలుగు కవయిత్రి**
   1) కుప్పాంబిక
   2) ఎలకూచి బాల సరస్వతి
   3) శ్రీయదేశి
   4) ఎవరూకాదు
8. **షబ్నవీసు పుస్తక రచయిత ఎవరు?**
   1) అల్లం నారాయణ
   2) రాళ్లబండి కవితా ప్రసాద్
   3) బున్న అయిలయ్య
   4) సంగిశెట్టి శ్రీనివాస్
9. **కింది వాటిలో సరైన వాక్యాలను గుర్తించండి?**
   ఎ) షబ్నవీసు అర్థం చీకటిలో కూడా రాయగలిగే లేఖకుడు
   బి) షబ్నవీసు తెలంగాణలో పత్రికా రంగం చీకటి కోణాలను వెల్లడించింది.
   1) ఎ 2) బి
   3) ఎ, బి 4) ఏదీకాదు
10. **వేములవాడ భీమకవి రచనలను గుర్తించండి?**
    1) రాఘవ పాండవీయం
    2) కవిజనాశ్రయం
    3) నృసింహపురాణం
    4) పైవన్నీ
11. **చరికొండ ధర్మన్న స్వగ్రామం ఏది?**
    1) జటప్రోలు 2) చరికొండ
    3) వేములవాడ 4) ఏదీకాదు
12. **చిత్ర భారతం రచన ఎవరు చేశారు?**
    1) కాకునూరు అప్పకవి
    2) మడికి సింగన
    3) వేములవాడ భీమకవి
    4) చరికొండ ధర్మన్న
13. **ఎలకూచి బాల సరస్వతి స్వగ్రామం?**
    1) జటప్రోలు 2) చరికొండ
    3) వేములవాడ 4) ఏదీకాదు
14. **ఎలకూచి వెంకట కృష్ణయ్య (ఎలకూచి బాల సరస్వతి) రచనలు గుర్తించండి?**
    1) వామన పురాణం
    2) చంద్రికా పరిణయం
    3) రంగకౌముది
    4) పైవన్నీ
15. **భర్తృహరి సుభాషిత త్రిశతిని మల్లభూపాలీయం పేరుతో తెలుగులో అనువదించిన వాడు?**
    1) కాకునూరు అప్పకవి
    2) ఎలకూచి బాల సరస్వతి
    3) మారన 4) ఎవరూకాదు
16. **వాణి నారాణి అని పేర్కొన్న కవి?**
    1) కాకునూరు అప్పకవి
    2) ఎలకూచి బాల సరస్వతి
    3) పిల్లలమర్రి పినవీరభద్రుడు
    4) వేములవాడ భీమకవి
17. **లాక్షణిక కవి ఎవరు?**
    1) కందుకూరి రుద్రకవి
    2) కాకునూరు అప్పకవి
    3) వేములవాడ భీమకవి
    4) మడికి సింగన
18. **పిల్లలమర్రి పిన వీరభద్రుడు సొంత జిల్లా?**
    1) మహబూబ్‌నగర్
    2) నల్లగొండ
    3) వరంగల్ 4) ఖమ్మం
19. **శృంగార శాకుంతలం, జైమినీ భారతం రచయిత?**
    1) కాకునూరు అప్పకవి
    2) గోన బుద్ధారెడ్డి
    3) పిల్లలమర్రి పినవీరభద్రుడు
    4) గౌరన
20. **పిల్లలమర్రి పినవీరభద్రుడు రచనలు**
    1) అవతార దర్పణం
    2) నారదీయము
    3) మానసోల్లాససారం
    4) పైవన్నీ
21. **కాకుమాను అప్పకవి స్వగ్రామం?**
    1) కాకునూరు 2) పాలకుర్తి
    3) కొండాపురం 4) ఏదీకాదు
22. **కాకునూరు అప్పకవి గ్రంథాలు ఏవి?**
    1) అంబికావాదం
    2) అప్పకవీయం
    3) అనంత వ్రతకల్పం
    4) పైవన్నీ
23. **డ్రీమ్స్ ఆఫ్ పోయెట్స్ ఆంగ్ల రచన ఎవరు చేశారు?**
    1) సంగిశెట్టి శ్రీనివాస్
    2) బూర్గుల రామకృష్ణారావు
    3) జూలూరి గౌరీ శంకర్
    4) ఎండ్లూరి సుధాకర్
24. **లహరీ పంచకం రచన ఎవరు చేశారు?**
    1) శంకరాచార్యులు
    2) బూర్గుల రామకృష్ణారావు
    3) జగన్నాథ పండితరాయలు
    4) సంగిశెట్టి శ్రీనివాస్
25. **బూర్గుల రామకృష్ణారావు రచనలు గుర్తించండి?**
    1) కృష్ణ శతకం
    2) సారస్వత వ్యాసముక్తావళి
    3) పారశీవాఙ్మయ చరిత్ర అనువాదం
    4) పైవన్నీ
26. **పండితుడు పంచామృతం అనేది ఏ గ్రంథం అనువాదం**
    1) కనకధారస్తవం
    2) లహరీ పంచకం
    3) సౌందర్యలహరీ
    4) ఆంధ్రమహాభాగవతం
27. **హిందీలో ఆంధ్ర మహాభాగవతాన్ని సమీక్షించిన వారు?**
    1) బున్న అయిలయ్య
    2) దాశరథి
    3) బూర్గుల రామకృష్ణారావు
    4) సంగిశెట్టి శ్రీనివాస్
28. **తొలి తెలుగు నిరోష్ఠ్య కావ్యం గుర్తించండి?**
    1) వరదరాజ స్తుతి
    2) శ్రీరంగ శతకం
    3) శతఘంటావధాని
    4) దశరథ రాజనందన చరిత్ర
29. **శతఘంటావధాని, అష్టభాషా కవితా విశారదుడు?**
    1) చందాల కేశవదాసు
    2) సురవరం ప్రతాపరెడ్డి
    3) మరింగంటి సింగరాచార్యులు
    4) అద్దంకి గంగాధర కవి
30. **తెలుగు కావ్యాన్ని ముస్లిం రాజులకు అంకితం ఇచ్చిన తొలి తెలుగు కవి?**
    1) అద్దంకి గంగాధరుడు
    2) మరింగంటి సింగరాచార్యులు
    3) సురవరం ప్రతాపరెడ్డి
    4) సారంగు తమ్మయ్య
31. **సారంగు తమ్మయ్య స్వస్థలం?**
    1) పటాన్‌చెరువు 2) గోల్కొండ
    3) నేలకొండపల్లి 4) భద్రాచలం
32. **మరింగంటి సింగరాచార్యుల రచనలు గుర్తించండి?**
    1) సీతాకళ్యాణం 2) వరదరాజస్తుతి
    3) రామకృష్ణ విజయం, శ్రీరంగశతకం
    4) పైవన్నీ
33. **అల్లం నారాయణ సొంత జిల్లా?**
    1) ఖమ్మం 2) వరంగల్
    3) కరీంనగర్ 4) నల్లగొండ
34. **తెలంగాణ రాష్ట్ర మొదటి ప్రెస్ అకాడమీ చైర్మన్?**
    1) అల్లం నారాయణ
    2) సాహు అల్లం రాజయ్య
    3) రాళ్లబండి కవితా ప్రసాద్
    4) బున్న అయిలయ్య
35. **తెలంగాణ జీవిత చిత్తరువుగా పిలిచే గ్రంథం?**
    1) యాది మనాది
    2) ఈ కాలపు దుఃఖం
    3) జగిత్యాల పల్లె 4) పైవన్నీ
36. **ప్రాణహిత వ్యాసం రాసిన తెలంగాణ కవి ఎవరు?**
    1) అల్లం నారాయణ
    2) అల్లం రాజయ్య
    3) సాహు 4) జయధీర్
37. **తెలంగాణ ఉద్యమ తీవ్రతను తెలియజేసే అల్లం నారాయణ రచన?**
    1) ఈ కాలపు దుఃఖం
    2) యాది మనాది
    3) జగిత్యాల పల్లె
    4) తొవ్వ ముచ్చట్లు
38. **అల్లం నారాయణ రచనలు గుర్తించండి?**
    1) ఈ కాలం దుఃఖం
    2) యాది మనాది
    3) జగిత్యాల పల్లె 4) పైవన్నీ
39. **చందాల కేశవదాసు స్వగ్రామం**
    1) నేలకొండపల్లి 2) గోల్కొండ
    3) పటాన్ చెరువు 4) జక్కేపల్లి
40. **కింది వాటిలో తొలి సినీగేయ రచయిత ఎవరు?**
    1) మరింగంటి సింగరాచార్యులు
    2) చందాల కేశవదాసు
    3) సుద్దాల హనుమంతు
    4) సుద్దాల అశోక్‌తేజ
41. **ఎవరి ఆధ్వర్యంలో బాలభారత్ సమాజం వారు నాటికలు ప్రదర్శించేవారు?**
    1) మరింగంటి సింగరాచార్యులు
    2) కందుకూరి రుద్రకవి
    3) చందాల కేశవదాసు
    4) దాశరథి
42. **చందాల కేశవదాసు రచనలు గుర్తించండి?**
    1) కేశవశతకం, జోలపాటలు
    2) రుక్మాంగద, మేలుకొలుపు
    3) బలిబంధనం సీతాకళ్యాణం
    4) పైవన్నీ
43. **తెలుగులో తొలి చిత్రం (టాకీ) అయిన భక్త ప్రహ్లాదకు పాటలు రాసిన తెలంగాణ సినీగేయ రచయిత?**
    1) చందాల కేశవదాసు
    2) మరింగంటి సింగరాచార్యులు
    3) సుద్దాల హనుమంతు
    4) సుద్దాల అశోక్‌తేజ
44. **పరబ్రహ్మ పరమేశ్వర కీర్తన ఎవరిది?**
    1) గౌరన 2) బద్దెన
    3) మారన 4) చందాల కేశవదాసు
45. **జయధీర్/ రేపల్లె తిరుమలరావు జన్మ స్థలం ఏది?**
    1) హనుమకొండ 2) వరంగల్
    3) ఖమ్మం 4) నల్లగొండ
46. **రేపల్లె తిరుమలరావు ఏ రచనలు వెలుగులోకి తెచ్చాడు?**
    1) గురజాడ డైరీలు
    2) తెలుగు లిపి పరిణామం, అభివృద్ధి
    3) సురవరం ప్రతాపరెడ్డి రచనలు
    4) పైవన్నీ
47. **సురవరం ప్రతాపరెడ్డి స్వగ్రామం?**
    1) మడికొండ 2) ఇటిక్యాలపాడు
    3) గుండాల 4) సుద్దాల
48. **సురవరం ప్రతాపరెడ్డి రచనలు గుర్తించండి?**
    1) హైందవ ధర్మవీరులు
    2) హిందువుల పండుగలు
    3) రామాయణ కాలం నాటి విశేషాలు
    4) పైవన్నీ
49. **సురవరం ప్రతాపరెడ్డికి ఆంధ్ర సాహిత్య అకాడమీ అవార్డు తెచ్చి పెట్టిన గ్రంథం?**
    1) సురవరం ప్రతాపరెడ్డి కథలు
    2) హిందువుల పండుగలు
    3) ఆంధ్రుల సాంఘిక చరిత్ర
    4) పైవేవీకాదు
50. **సురవరం ప్రతాపరెడ్డి ఏ గ్రంథంలో నిజాం కాలం నాటి ప్రజల జీవితాన్ని గురించి వివరించారు?**
    1) సురవరం ప్రతాపరెడ్డి కథలు
    2) హైందవ ధర్మవీరులు
    3) ఆంధ్రుల సాంఘిక చరిత్ర
    4) రామాయణ కాలం నాటి విశేషాలు
51. **తెలంగాణ రాజకీయ, సాంఘిక చైతన్యానికి గుర్తు?**
    1) మాడపాటి హనుమంతరావు
    2) కొండా లక్ష్మణ బాపూజీ
    3) దేవులపల్లి రామానుజచార్యులు
    4) సురవరం ప్రతాపరెడ్డి
52. **సురవరం ప్రతాపరెడ్డి గురించి సరికాని వ్యాఖ్యలు?**
    1) ఇతనిది మహబూబ్‌నగర్ జిల్లా
    2) గోల్కొండ పత్రిక స్థాపన
    3) ఆంధ్రమహాసభ మొట్టమొదటి అధ్యక్షులు
    4) పైవన్నీ
53. **అవధాన విద్య - ఆరంభ వికాసాలు గ్రంథ రచయిత?**
    1) జయదీర్
    2) అల్లం నారాయణ
    3) రాళ్లబండి కవితా ప్రసాద్
    4) బున్న అయిలయ్య

సమాధానాలు

1-4	2-1	3-4	4-1
5-3	6-5	7-1	8-4
9-3	10-4	11-2	12-4
13-1	14-4	15-2	16-3
17-2	18-2	19-3	20-4
21-1	22-4	23-2	24-3
25-4	26-2	27-3	28-4
29-3	30-1	31-2	32-4
33-3	34-1	35-3	36-1
37-2	38-4	39-4	40-2
41-3	42-4	43-1	44-4
45-1	46-4	47-2	48-4
49-3	50-1	51-4	52-4
53-3			